# కర్నూలు | నంద్యాల వార్త





14 అక్టోబరు, 2022 శుక్రవారం పేజీలు 4


కర్నూలు, ప్రభాతవార్త బ్యూరో :

జగన్ ప్రభుత్వం అవినీతి రహితపాలన అందిస్తున్నామని బల్లగుద్ది చెపుతోంది. అవినీతిపై యుద్ధం చేస్తున్నామని,ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్కడైన ఎవరైనా అవినీతికి పాల్పడితే ఫిర్యాదు చేయడానికి ఒక టోల్ ఫ్రీ నంబరు ఇచ్చి ఆ టోల్ ఫ్రీ నంబరు ప్రభుత్వ కార్యాలయాల్లో డిస్ ప్లే చేయకపోతే కూడ మాకు చెప్పాలని ఢంకా బజాయించి చెపుతోంది. అవినీతిపై ప్రభుత్వ చెపుతున్న మాటలు వినడానికి బాగానే ఉన్నా ప్రభుత్వమే అవినీతిపై ఇలా యుద్ధం చేస్తుంటే ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఎప్పుడో అంతమై ఉండేది. కాని మాటలకు చేతలకు వేర్వేరని ప్రభుత్వ అధికారులను చూస్తే తెలుస్తుంది. అవినీతి కోసమే అధికారులమయ్యామనే రీతిలో ప్రతిపనికి పైసలు వసూలు చేస్తున్నారు. ఇందుకు కర్నూలు కార్పొరేషన్ అధికారులు ఓ చక్కటి ఉదాహరణ.

- అవినీతి కోసమే అధికారులు..
- ప్రతిపనికి పైసలు..!
- యధా కమీషనర్ తధా అధికారులన్నట్లు..!
- మేయర్ అంటే లెక్కచేయని అధికారులు

కార్పొరేషన్‌లో ఏ స్థాయి అధికారి ఆ స్థాయిలో పైసలు దండుకుంటున్నారు. బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్లు,సిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు ఎవరి దందా వారు మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసుకుంటున్నారు. వీరికి డబ్బులు ముడితే చాలు బిల్డింగ్ అప్రూవల్ లేకపోయినా కళ్లుండి కాబోదుల్లా వ్యవహరిస్తారు. అంతేకాదు ప్రభుత్వ పోరంబోకు, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టినా పట్టించుకోరు. స్థలం ఆక్ర మించి కట్టడాలు కట్టారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే మున్సిపల్ అధికారు లకు ఇక పండుగే. ఫిర్యాదు వస్తే చాలు ఆక్రమణదారులకు మీరు అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని, మీకు పదిరోజులు గడువు ఇస్తున్నా మని నోటీసులు ఇచ్చేస్తారు. ఈలోపు ఆక్రమణదారులు అధికారులకు కాసుల ఆశ చూపడంతో ఊరకుండిపోతారు.

• వివరాలు 2లో



# అవినీతికి కేరాఫ్.. మున్సిపల్ కార్పొరేషన్..!

## గాజులదిన్నె ప్రాజెక్టుకు జలకళ..!

- జీడీపీ పూర్తి స్థాయి నిండటంతో 1,3,4,5 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల.
- రబీకి సాగు ఇక పుష్కలం



**గోనెగండ్ల అక్టోబరు 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు(సంజీవయ్య సాగర్) పూర్తి స్థయిలో నిండటంతో జలాశయంలోకి బుధవారం ఎగువ ప్రాంతాలైన పత్తికొండ ,తుగ్గలి, మద్దికేర, ఆస్పరి, ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో హంద్రీనీవా ద్వారా జీడీపీకి భారీ వరద నీరు 42వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో గాజులదిన్నె ప్రాజెక్టు అధికారులు గురువారం తెల్లవారుజామున హంద్రీ ప్రాంతాలలో ఉన్న వారి జీడీపీ గేట్లు ఎత్తితున్నట్లు తెలిపారు. గురువారం తెల్లవారుజామున గాజులదిన్నె ప్రాజెక్టు గేట్లు 3,4 ఎత్తి హంద్రీకి 10వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.ఉదయం 10 గంటలకు వరద ఎక్కువ కావడంతో గేట్లు 1,3,4,5 ఎత్తి 42వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.సాయంత్రం నుంచి 3 గేట్లతో 27వేల క్యూసెక్కుల నీటి విడుదల చేసిన్నట్లు ఇఇ సైలేశ్వర్, గాజులదిన్నె ప్రాజెక్టు డీఇ విజయ్‌కుమార్, ఎఇ అలీ,పరమేష్ తెలిపారు.అలాగే గాజులదిన్నె ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 4.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయంలో నీటి నిల్వ 4.2 టీఎంసీలు దాటడంతో జాలాశయం 4 గేట్లు ఎత్తి దిగువకు 42వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అంతకుముందు గంగమ్మకు పూజలు ఇఇ సైలేశ్వర్,తహశీల్దార్ వేణుగోపాల్, డీఇ విజయ్ కుమార్, ఎఇ అలీ,పరమేష్,ఎస్ఐ మోహన్ కిశోర్ రెడ్డి నిర్వహించారు.గాజులదిన్నె ప్రాజెక్టు కింద 24 వేల ఎకరాల ఆయకట్టు ఉంది.అలాగే కర్నూలు, పత్తికొండ, డోన్, నియోజకవర్గానికి తాగునీటి సరఫరా చేస్తున్నారు. ఈ ఎడాది అక్టోబరులో నిండటంతో ఆయకట్టు రైతుల్లో పంటల సాగుపై ఆశలు చిగురించాయి.గోనెగండ్ల మండలంలో భారీ వర్షాం కురవడంతో మండల పరిధిలోని గంజహళ్ళి మల్లెల వంక భారీ వరద నీరుతో ప్రవాహించింది. ప్రధాన రాహదారిపై వరద నీరు ప్రవాహించడం వల్ల గోనెగండ్ల నుంచి బైలుప్పల గ్రామాలకు రాక పోకలు నిల్చిపోయ్యాయి. అగ్రహారం సమీపంలో ఉన్న వంక వరద నీటితో ప్రవాహించడం జరిగింది. గోనెగండ్ల తో పాటు అన్ని గ్రామాలలో భారీ వర్షం 92.6 ఎమ్.ఎమ్‌గా కురిసిందని అధికారులు తెలిపారు. పంట పొలలో నీరు భారీగా నిలిచి పోయింది. జీడీపీ వర్క్ఇన్స్పెక్టర్ ఉగ్రనరసింహుడు,వారి సిబ్బంది పాల్గొన్నారు.

## హంద్రి నది లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస ఏర్పాట్లు...



**కర్నూలు, అక్టోబర్, 13, ప్రభాతవార్త :** కర్నూలు నగర పాలక సంస్థ భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వరద నీటి వలన, హంద్రి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది, తద్వారా కర్నూలు నగరములోని వివిద లోతట్టు ప్రాంతాలలో ప్రమాద హెచ్చరికలు జారిచేయడమైనది మరియు ప్రజలను సురక్షత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది. బుధవారపేట లోని చెట్టు క్రింద బడి, ఎ. క్యాంపు లోని మునిసిపల్ పాఠశాలలో పునరావాస కేంద్రాలుగా తగు ఏర్పాట్లు చేయడమైనది. కావున, కర్నూలు నగరములోని లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను పై పునరావాస కేంద్రాలలో చేరమని కోరడమైనది. కార్యక్రమములో, కమీషనరు ప్రజలకు అవగహన కల్పించడమైనది మరియు అప్రమత్య చర్యలపై అధికారులకు తగు సూచనలు మరియు ఆదేశాలు జారిచేయడమైనది.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించండి



**కర్నూలు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ సూచించారు. గురువారం వెలగపూడిలోని సచివాలయం నుంచి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, టాప్ ఫోర్ ప్రియరిటీ సర్వీస్, స్పందన, తదితర అంశాల పై జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ మాట్లాడుతూ సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు జిల్లా కలెక్టర్లతో పాటు సంబంధిత అధికారులు అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, నీటిపారుదల, పరిశ్రమలు, మానవ వనరుల అభివృద్ధి, పేదరిక నిర్మూలన, మౌలిక సదుపాయాల కల్పన తదితర కీలక అంశాల్లో సుస్థిరమైన, సమగ్రమైన అభివృద్ధి సాధించాలన్నారు. టాప్ ఫోర్ ప్రియరిటీ సర్వీస్ బియ్యం కార్డు, వైఎస్ఆర్ పెన్షన్ కానుక, ఇంటి పట్టా, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డు, టాప్ టెన్ ప్రయారిటీ సర్వీస్ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, 1బి, అడంగల్, తదితర అంశాల్లో కేటాయించిన లక్ష్యాన్ని సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల పథకాలన్నీ అర్హులైన వారందరికీ పారదర్శకంగా అందేలా చూడాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వారీగా రోజువారీ లక్ష్యాలను అధిగమించాలన్నారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ప్రొబేషనరీ డెప్యూటీ కలెక్టర్ లు ఎన్.మనోజ్ రెడ్డి, జి.వి.రమణ కాంత్ రెడ్డి తదితర జిల్లాధికారులు పాల్గొన్నారు.

## మంగంపేట సమీపంలోని చెరువుకు గండి..!

- ప్రమాదంలో రెండవ చెరువు
- అవుకు మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం
- నీటమునిగిన వందల ఎకరాలలోని పంట
- రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే కాటసాని, ఎంపిపి చల్లా



2లో



**అవుకు, అక్టోబర్13, ప్రభాతవార్త:** అవుకు మండలంలో బుధవారం భారీ వర్షాలు కురవడంతో ఎర్రమల్ల కొండలోని కొన్ని గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అదే విధంగా మండలంలోని మంగంపేట సమీపంలోని కాశిరెడ్డినాయన ఆశ్రమం దగ్గర ఉన్న చెరువుకు గండిపడడంతో వంకలు,వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువుకు సమీపంలోని 200 ఎకరాలలోని గిరిజనుల పంట పొలాలు నీటమునిగిపోయాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అక్కడే ఉన్న రెండవ చెరువు ప్రమాదస్థాయికి చేరుకోవడంతో మంగంపేట తండా గ్రామవాసులు ఇచ్చిన సమాచారంతో బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డిలు అధికారులతో కలిసి గండిపడిన చెరువును పరిశీలించారు. అనంతరం రెండవ చెరువు ప్రమాదంలో ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్‌శాఖ డీఈ భాస్కర్‌ను అడిగి తెలుసుకోవడం జరిగింది. మంగంపేట తండాలో నీటమునిగిన 200 ఎకరాల పంట పొలాలను పరిశీలించి..



## ఉధృతంగా ఉప్పొంగుతున్న వేదావతి నది..!

- కర్ణాటక-ఆంధ్రాకు నిలిచిపోయిన రాకపోకలు
- హొళగుంద-హెబ్బటం-ఆదోనికి రాకపోకలు బంద్



**హొళగుంద, అక్టోబరు 13, ప్రభాతవార్త :** గత వారంరోజులుగా ఉధృతంగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని మార్లమడికి గ్రామం వద్ద ఉన్న వేదావతి నది(హగరి) వరద నీటి ఉధృతితో ఉప్పొంగిపొర్లుతుంది. దీంతో హొళగుంద నుండి కర్ణాటకలోని బళ్లారి, శిరుగుప్ప, కంప్లిలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హొళగుంద-హెబ్బటం-ఆదోనికి రాకపోకలు నిలిచిపోయాయి. హెబ్బటం గ్రామం వద్ద ఉన్న వంకకు భారీగా వరదనీరు రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అత్యవసర వైద్యసేవల కోసం వెళ్లాలంటే హొళగుంద వయా ఆలూరు మీదుగా ఆదోనికి వెళ్లాల్సి ఉందని ప్రజలు తెలిపారు. ప్రతి ఏడాది భారీ వర్షాలు వస్తే హెబ్బటం గ్రామం వద్ద ఉన్న వాగుకు వంకలకు రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. వాగు ఎత్తును పెంచాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అలాగే మండల పరిధిలోని భారీ వర్షానికి చెరువులు, వాగులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. కాగా ఈ వర్షానికి రైతన్నలు తమ పంటపొలాల్లో వేసుకున్న పంటలు చేతికి రాక తీవ్ర అప్పుల ఊబిలో చిక్కుకుపోయారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల రైతులు కోరారు.



## గోనెగండ్లలో.. భారీ వర్షం..!

- హెచ్ కైరవాడిలో దాదాపు 100 ఎకరాలలో వరద నీరుతో భారీ పంటలు నష్టం



**గోనెగండ్ల అక్టోబరు 13 ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని హంద్రీనీవా ద్వారా కిందకు విడుదల చేశారు.భారీ వరద నీటిలో హెచ్ కైరవాడితో పాటు హంద్రీనీవా అనుకొని ఉన్న ప్రాంతాల పంటలు దాదాపు 100 ఎకరాలు వరద నీటిలో మునిగి పోయ్యాయిని రైతులు అవేధన వ్యక్తం చేశారు.రైతులు తమ పంట పొలలో వేసుకున్న పంటలు మొక్కజోన్న, వేరుశనగ,పత్తి మొదలగు పంటలు సాగు చేసుకున్నారు.ఎకరానికి రూ.50వేలు చెప్పున పెట్టుబడులు పెట్టారని వారు తెలిపారు.చెతికి వచ్చిన పంట మొత్తం హంద్రీనీవా వరదలో కొటు కొని పోవాడంతో రైతులు భారీగా నష్టపోయ్యారు. వరదలో మునిగి పోయిన పంటలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం చేయాలని నష్టపోయిన రైతులు,గ్రామ ప్రజలు కోరారు,

**-అలువాల,గంజహళ్ళి, గోనెగండ్ల లో భారీ వర్షపాతం నామోదు:**

మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు అన్ని గ్రామంలో భారీ వర్షపాతం నామోదు అయిందని అధికారులు తెలిపారు.వర్షపాతం 96.2ఎమ్.ఎమ్‌గా నమోదు అయింది.అలువాల గ్రామ సమీపంలో వంక భారీ స్థాయిలో వరద నీరు ప్రవహించింది. మెరప పంటలలో వరద నీటిలో మునిగిపో య్యాయని రైతులు అవేదన వ్యక్తం చేశారు. గంజహళ్ళి గ్రామ సమీపంలో ఉన్న మల్లెల వంకకు భారీ వరదతో ప్రవహించింది. గంజహళ్ళి,బైలుప్పల గ్రామాల మధ్య రాకపోకలు నిల్చిపోయ్యాయి.గోనెగండ్లలో భారీ వర్షనికి మొట్టి వీధి కాలనీ భారీ వర్షపు నీటితో తమ ఇంట్లోకి నీరు చేరడంతో ఇంట్లో ఉన్న ధన్యలు,వస్తువులు నీటమునిగి పోయ్యాయిని కాలనీ వసులు తెలిపారు.



## మండలంలో కురిసిన భారీ వర్షం..!

- పొంగిన వాగులు,వంకలు
- నీట మునిగిన పంటపొలాలు
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

**మంత్రాలయం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది.ముఖ్యంగా మండల పరిధిలోని మాధవరం, రాంపురం,కాచాపురం,రచ్చుమర్రి,మాలపల్లి,సింగరాజనహళ్ళి,వగరూరు,వి.తిమ్మాపురం,బూదూరు,సూగూరు,కల్లుదేవకుంట,చిలకలడోణ,మంత్రాలయం,చెట్నహళ్ళి గ్రామాల్లో ఈ భారీ వర్షం కురిసింది.మండలంలో సుమారు 28.44 ఎంఎం వర్షం కురిసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లోని వాగులు,వంకలు పొంగిపొర్లాయి.ముఖ్యంగా సూగూరు-మాధవరం గ్రామాల మధ్య వంక పొంగి పొర్లడంతో వాహనదారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.అదేవిధంగా ఈ భారీ వర్షానికి రైతులు సాగుచేసిన పంటలు నీట మునిగాయి.ముఖ్యంగా పత్తి,వరి,చెరకు,మిరప,ఉల్లి తదితర పంటలు నీట మునిగాయి.పంటలు నీట మునగడంతో పంటలు చేతికి రావని,చేసిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.





## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

- కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మూడవ విడత రైతుభరోసా కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఈనెల 17న ఆళ్లగడ్డకు వస్తున్నారు. రైతుభరోసా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రాకకోసం పకడ్బంది ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ముఖ్యమంత్రి కార్యక్రమాల కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం సంబంధిత అధికారులను అదేశించారు. గురువారం ఆళ్లగడ్డపట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డుడ్‌లో హెలిప్యాడ్ తనిఖీ పర్యటన ఏర్పాట్లపై వారు సమీక్షించారు. జిల్లా ఎస్పీరఘువీర్‌రెడ్డి,ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆళ్లగడ్డ శాసన గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రోటోకాల్ ప్రకారం అప్పగించిన పనుల్లో జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. హెలిప్యాడ్ చుట్టు బారికేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు దుమ్ములేకుండా వాటరీంగ్ చేయాలని ఆర్అండ్‌బి ఎస్ఇ, అగ్నిమాపక అధికారులను అదేశించారు. దారిపొడువును బారికేడింగ్‌లు ఏర్పాటు చేయాలి. వైపిపిఎం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగసభ ప్రాంగణం అలంకరించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టపోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. పట్టణంలో అడుగడుగున పోలీస్ బందోబస్తును నియమించారు. బహిరంగసభ ప్రదేశాన్ని హెలిప్యాడ్ మైదానాన్ని వారు పరిశీలించి పలు అదేశాలు జారీచేశారు. హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్ ద్వారా బహిరంగసభ ప్రాంగణానికి ముఖ్యమంత్రి చేరుకుంటారు. దారిపొడువున అలంకరించాలని అదేశించారు. ఆర్డీఓ శ్రీనివాసులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అవినీతికి కేరాఫ్.. మున్సిపల్ కార్పొరేషన్..!



(మొదటి పేజీ తరువాయి) ఉల్చాల రోడ్డులో పోరంబోకు భూమిలో లే అవుట్ స్థలానికి అడ్డంగా నిర్మాణాలు చేపట్టారని ఎం పెద్దయ్య అనే వ్యక్తి ఫిర్యాదు చేస్తే ఆక్రమణదారునికి 10మే2022న నోటీసు ఇచ్చి చేతుల దులిపేసుకున్నారు. ఆక్రమణ దారునకు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నా యని, మేము ఏమీ చేయలేమని, కోర్టుకు పోవాలని ఉచిత సలహా ఇచ్చి చేతులు దులుపు కున్న తీరు హాస్యాస్పదం. ఇవేకాదు అపార్టుమెంట్ల నిర్మాణాలలో కూడ అధికారులు చేతికి అందినకాడికి దండుకుని పార్కింగ్‌కు కేటాయించిన స్థలంలో కమర్షియల్ కాంప్లెక్సులు కట్టినా ఊరకుంటున్నారు. పార్కింగ్ స్థలం లేక వాహనాలు బయటనే పార్కింగ్ చేసుకునే పరిస్థితి. కర్నూలు ప్రధాన కూడళ్లలో స్పష్టంగా కనిపిస్తుంది.

**కమీషనర్ ఐఏఎస్ అయినా :** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా ఐఎఎస్‌ను నియమించినా అధికారుల పనితీరు మారలేదు. యథా కమీషనర్ తథా అధికారులన్నట్లు పరిస్థితి ఉంది. అవినీతి, అక్రమాలు పోలేదు కదా సిబ్బంది కూడ బాధితుల పట్ల తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలో ప్రజలు ఇచ్చిన ఏ సమస్య పరిష్కారం దొరకక పోగ ప్రజల ఇబ్బందులు పట్టించుకునే వారే కరువయ్యారు. అధికార పార్టీ కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశంలో అధికారులను నిలదీసిన సందర్భాలు అనేకం.

**మేయర్ అంటే లెక్కచేయని అధికారులు :** కర్నూలు కార్పొరేషన్ పాలక మండలి ఏర్పాటు అయ్యి రెండేళ్ల అవుతుంది. పాలక మండలి ఏర్పాటు అయ్యి రెండేళ్ల అయినా నగరంలో ఏ ఒక్క అభివృది పని జరగలేదు. గతంలో నగరంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో అవే సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. తాగునీరు సమస్య పరిష్కారం కాలేదు. మేయర్ బివై రామయ్య గెలిచిన 19వ వార్డులో ప్రజలు కూడ తాగునీటి సమస్య,రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు లేక భాదపడుతున్నారు. మేయర్ కూడ తన స్వలాభంపై ఉన్న శ్రద్ద వార్డుల సమస్యలపై చూపడం లేదని అధికారులే కాదు సిబ్బంది నుండి కూడా వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలా చేయడంతో మేయర్ మాటను ఎవరు ఖాతరు చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల మున్సిపల్ ఇంజనీర్ ఏసిబికి ట్రాప్ కావడం అక్కడ జరిగే అవినీతికి అద్దం పడుతుంది. అలాగే మొన్న ఓ కార్పొరేటర్ వార్డు సమస్యలపై కౌన్సిల్‌లో లేవనెత్తినందుకు రాజకీయ కక్ష సాధిస్తున్నారని కెఎంసి ముందు నిరసనకు కూర్చున్న తీరు కార్పొరేషన్‌లో పరిస్థితి ఎంత దారుణమో తెలుస్తుంది. ఏదిఏమైనా కర్నూలు కార్పొరేషన్ అంటే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందనడంలో ఎటువంటి సందేహం లేదు.


KURNOOL MUNICIPAL CORPORATION
Town Planning Section
U.C.No. 01/2022/WPRS -95 Dt.10-05-2022
(Notice under section 405, 406 & 461 of HMC Act, 1955)
Sub: Kurnool Municipal Corporation – Town Planning Wing – Unauthorized occupation of Municipal Land (municipal street as per street Sy.No-128/2 ) by constructing COMMERCIAL SHOPS structure – Occupation of PWD PORAMBOKU KALUVA Land measuring about an extent 88.88 Sq.yds. in T.S.No-128/2, 76/97-37-1,ULCHALA ROAD, Kurnool – Removal of encroachment – Show Cause Notice issued – Regarding.
***
Whereas it has been brought to the notice of the undersigned that you have constructed COMMERCIAL SHOPS structure unauthorizedly by encroaching PWD PORAMBOKU KALUVA Land 88.88 Sq.yds covered in T.S.No-128/2, 76/97-37-1,ULCHALA ROAD, Kurnool. The said land is part and parcel of municipal street as per street Sy.No-128/2 , which is intended for or used by general public for the passage of vehicles and pedestrians. You have been directed previously by the officials of Kurnool Municipal Corporation to vacate the encroached of PWD PORAMBOKU KALUVA Land. But still you are continuing the occupation of municipal land and thereby causing public inconvenience.
Therefore, you are hereby directed to remove the said unauthorized constructions / structures raised in Municipal land immediately within 7 days from the date of receipt of this notice, failing which this office will take further steps to remove the unauthorized and encroached structures without issue of any further notice by the Kurnool Corporation. The expenses incurred shall be recovered from you for removal of encroachments as per the provisions of HMC Act, 1955.
17/5/2022
For Commissioner, Municipal Corporation, Kurnool.
To
Sri/Smt NUHAIL AHMED , S/o. SHABBIR AHMED,
9515124399,9849663186 ,D.No. 76/97-37-1

## వరద ప్రవాహం పెరుగుతున్న కారణంగా అప్రమత్తంగా ఉండాలి

**: జలవనరుల శాఖ, రెవెన్యూ శాఖల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు**



**కర్నూలు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** వర్షాల కారణంగా హంద్రీ, తుంగభద్ర నదుల్లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున జలవనరుల శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు ఆదేశించారు గురువారం రాత్రి నగరంలోని ఆనంద్ టాకీస్ వద్ద హంద్రీ నదిలో నీటి ప్రవాహాన్ని జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, జల వనరుల శాఖ, రెవెన్యూ అధికారుల తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా హంద్రీ నదిలో 20,820 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.గాజుల దిన్నె ప్రాజెక్టు లో ఉదయం వదిలిన నీరు ఇప్పుడు హంద్రీ లో కలిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.. నిరంతరం నదుల్లో నీటి ప్రవాహాన్ని పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు..హంద్రీ నది సమీపంలోని ప్రజలను అవసరమైన పక్షంలో తరలించేందుకు ముందుగానే పునరావాస ఏర్పాట్లు చేయాలని మునిసిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు

## మంగంపేట సమీపంలోని చెరువుకు గండి

**(మొదటి పేజీ తరువాయి)** పంటనష్ట పరిహారాన్ని అందించాలని ఎమ్మెల్యే,ఎంపిపి అధికారులకు తెలియజేశారు.ఈ 200ఎకరాలలో రైతులు వరి,కంది,మిరప,పసుపు,మొక్కజొన్న వంటి తదితర పంటలను వేయడం జరిగిందని రైతులు తెలియజేశారు.అయితే గిరిజన పొలాలు ఆర్‌వోఆర్‌లు,ప్రభుత్వ పొలాలు కొన్ని ఉన్నాయని అవి ఆన్‌లైన్‌లో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వీటిని పరిష్కరించాలని రైతులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే జిల్లా జాయింట్ కలెక్టర్‌తో రైతుల పంట పొలాలు మునిగిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి పొలాలు ఆన్‌లైన్‌లో లేకపోవడంతో రైతులకు పంటనష్ట పరిహారం రావడంలేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.అదే విధంగా వాటిని ఆన్‌లైన్ చేయడానికి స్థానిక మండల తహసీల్దార్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.దీంతో రైతులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం ఆర్‌వోఆర్ ద్వారా ప్రభుత్వ భూములను ఇవ్వడం జరిగిందని ఈ భూములు ఆన్‌లైన్‌లో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఆయన తెలియజేశారు.బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్ద ఉన్న చెరువుకు భారీగా వరదనీరు రావడంతో చెరువుకు గండిపడడం జరిగిందని దీంతో 200ఎకరాలలో పంట పొలాలు నీటమునగడం జరిగిందని ఆయన తెలియజేశారు.నష్టపోయిన రైతులందరికి వైఎస్సార్ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలియజేశారు.అదే విధంగా అవుకు మండలంలోని కునుకుంట్ల గ్రామంలో గ్రామంలోని చెరువుకు భారీగా వర్షపు నీరు రావడంతో చెరువులో నీరు ప్రమాదస్థాయికి చేరుకుని వర్షపునీరు గ్రామంలోని ప్రజల ఇళ్లల్లోకి వెళ్లడం జరిగింది.అదే విధంగా మండలంలోని ఉప్పలపాడు గ్రామ సమీపం వద్ద ఉన్న వంక అధికంగా ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు అంతరాయం జరిగింది.అదే విధంగా అవుకు పట్టణంలోని పాలేరువాగు అధికంగా ప్రవహించడంతో పలు పంట పొలాలు నీటమునిగాయని స్థానికులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,మంగంపేట తండా గ్రామ సర్పంచ్ తులశమ్మ,మాజీ ఎంపిటిసి బి.బాలునాయక్,వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దిలేటి నాయక్,స్వామినాయక్, బాలునాయక్,బాలస్వామి నాయక్,శివుడు నాయక్,రేకేనాయక్,బద్దె తిరుపాల్‌నాయక్,అంగడి లక్ష్మినాయక్,మద్దిలేటి నాయక్,ప్రజలు,మండల తహసీల్దార్ శ్రీనివాసులు,మండల ఏవో ఈ.ప్రసాదరావు,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ విద్యార్థి ఉద్యమ సదస్సును జయప్రదం చేయండి

**ఆదోని రూరల్,అక్టోబరు 13,ప్రభాతవార్త :** సీమ విద్యార్థి సంఘం (ఎస్‌విఎస్)ఆధ్వర్యంలో ఈ నెల 28న ఎమ్మిగనూరులో జరుగు రాయలసీమ విద్యార్థి ఉద్యమ సదస్సును జయప్రదం చేయాలని ఆర్‌సీసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆర్‌సీసీ మరియు సీయ విద్యార్థి సంఘం నాయకులు పట్టణంలోని ఆర్‌సీసీ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన రాయలసీమ సమగ్ర అభివృద్ధి జరగాలంటే పోరాటాలే శరణ్యమని దానికి విద్యార్థులే నాయకత్వం వహించాలన్నారు. భవిష్యత్తు రాయలసీమ ఉద్యమ నాయకత్వాన్ని తయారుచేయడం కోసమే ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో రాయలసీమ ఎలా వెనుకబాటుకు గురైంది,సాగు,త్రాగు నీటి రంగాలలో ఎలా నష్టపోయింది,విద్యా, ఉపాధిలో వివక్ష ఎలా ఉందని,రాజకీయ అవకాశాలలో ఎలా వెనుకబడిపోయాం అనే అంశాలపై ఈ సదస్సులో వివరణలు ఉంటాయన్నారు. కావున రాయలసీమ వాదులు,మేధావులు పాల్గొనాలని కోరారు. అనంతరం సీమ విద్యార్థి నాయకులు మధు,ఆర్‌సీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజన్నలు మాట్లాడారు. ఈ సమావేశంలో ఆర్‌సీసీ నాయకులు ప్రతాప్,రవివర్మ,రాజ్‌కుమార్,రఘురామిరెడ్డి,సుధాకర్,రంగ,బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదు పై స్పందించాలి- రూరల్ సిఐ సుదారెడ్డి

**జూపాడుబంగ్లా ,అక్టోబర్ 13 ప్రభాతవార్త :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందిచాలని నందికొట్కూరు రూరల్ సిఐ సుధాకరెడ్డి అన్నారు. జూపాడుబంగ్లా పోలీస్‌స్టేషన్‌ను గురువారం సిఐ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐ తెలిపారు. సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు పరికరాలు ఇచ్చిన వైకాపా నాయకులు

**నందికొట్కూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త:** స్తానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు వైకాపా నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి సహకారంతో వైద్య పరికరాలను కౌన్సిలర్ లాలు వరప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యులకు అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.రాయుడు మాట్లాడుతు వైద్యశాలకు వచ్చే రోగులకు అత్యవసర మయ్యే ఆక్సిజన్, బీపి పరికరాలు చంద్రమౌళి ఇవ్వడం హార్షణీయమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషన్ సత్యనారాయణ, కౌన్సిలర్ చిన్నరాజు, పి.రమేష్, వైకాపా నాయకులు బ్రహ్మయ్య, బోయశేఖర్, జవ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి దశ దిశనిర్ధేశంచేసిన ఎంపిడిఓ రమణ

**పగిడ్యాల, అక్టోబరు 13,ప్రభాతవార్త :** గ్రామ సచివాలయ సిబ్బందికి మండల అభివృద్ధి అధికారి బివి.రమణ దశ,దిశ నిర్ధేశం చేశారు. గురువారం పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామ సచివాలయం -1, గ్రామ సచివాలయం -2లను సందర్శించారు. సిబ్బందితో ఎంపిడిఓ బివి.రమణ, ఇఓఆర్‌డి పుల్ల య్యలు సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేవిషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. అర్హులందరికీ పథకాలు అందేవిధంగా చూసుకోవలసిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఎంతైనావుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు గురించి చర్చించారు. సచివాలయం -1 పరిధిలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వ పథకాలు త్వరగా రైతులకు చేరుటకు తీసుకోవలసిన చర్యలు ఎంపిడిఓ బివి.రమణ, ఇఓఆర్‌డి పుల్లయ్య వివరించారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి ఈ కేవైసీ (ఈ క్రాప్‌బుకింగ్)కోసం తీసుకో వలసిన చర్యలను అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటరమణ వివరించారు. నెహ్రూనగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరీ, పంచాయతీ కార్యదర్శి వీరన్నయాదవ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదోని డివిజన్‌లో భారీ వర్షం

- రైతన్నల పంటలు నేలపాలు
- కొన్ని గ్రామాలకు రాకపోకలు బంద్
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు



**ఆదోని రూరల్,అక్టోబరు 13,ప్రభాతవార్త :** రైతన్నలు వర్షాన్ని నమ్ముకుని వేలకు వేలు ఖర్చుచేసి పంట సాగు చేస్తే మొదట్లో వర్షం రాక పంటలో దెబ్బతిన్నాయని కానీ ఇప్పుడు అధిక వర్షాలు వచ్చి ఉన్న అరకొర పంట కూడ కొట్టుక పోయిందంటూ రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. బుధవారం రాత్రి ఆదోని నియోజకవర్గం లో కురిసిన భారీ వర్షానికి ఒకవైపు పంటలు మట్టిపాలు మరోవైపు కొన్ని గ్రామాల ప్రజలకు రాకపోకలు బంద్ అయ్యాయి వివరాల్లోకి వెళితే ఆదోని నియోజకవర్గంలోని చిన్నహరివాణం,చిన్నగోనెహాలు,గ్రామాల్లో దాదాపు 2400మంది ఓటర్లు ఉన్నారు. గ్రామాల సమీపంలోనే ఉన్న మేకవంకకు పట్టణం నుంచి వర్షపునీరు భారీ మొత్తంలో వర్షం నీరు వచ్చి నేటి ఉధృతంగా పెరగడంతో గ్రామం నుంచి పట్టణానికి వచ్చేందుకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆదోని డివిజన్‌లో నిన్న రాత్రి కురిసిన వర్షపాతం నమోదు మంత్రాలయం 28.4ఎంఎం,కోసిగి 25.0ఎంఎం,కౌతాళం 18.4ఎంఎం,పెద్దకడుబూరు 97.2ఎంఎం, ఎమ్మిగనూరు 83.8ఎంఎం,నందవరం 112.6ఎంఎం,గోనెగండ్ల 96.2ఎంఎం,ఆదోని 36.2ఎంఎం, హొళగుంద 25.2ఎంఎం ఈ విధంగా వర్షపాతం నమోదయింది. ఇప్పటివరకు ఈ విధంగా భారీ వర్షాలు రావడంతో ముందు ముందు ఏఏ మొత్తంలో వర్షాలు పడతాయని రైతన్నల్లో ఆందోళనకు గురవుతున్నారు. రైతన్నలకు ఏదేమైనా ప్రభుత్వాన్ని ఆదుకోవాలని ఆయా గ్రామ రైతులు కోరుతున్నారు.

## గ్రంథాలయ అభివృద్ధికి అందరు సహకరించాలి

**వెల్దుర్తి,అక్టోబర్13,ప్రభాతవార్త :** గ్రంథాలయ అభివృద్ధికి అందరు సహకరించాలని వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ తిరివీధిసాయిప్రసాద్ అన్నారు.స్థానిక గ్రంథాలయంలో గురువారం గ్రంథాల యాధికారిణి కవితబాయి అధ్యక్షతన కమిటీ సభ్యులు వి.యం.హరిసింహానాయుడతో కలిసి ఆయన పాత్రికేయులతో మాట్లాడారు.సాయిప్రసాద్ మాట్లాడుతూ ఈనెల17న సోమవారం గ్రంథాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.ఈ సమావేశానికి జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మెన్ మద్దూరు సుభాష్‌చంద్రబోస్,కార్యదర్శి ప్రకాష్ వస్తున్నారన్నారు.స్థానిక నాయకులు,మండల అధికారులు, విద్యావేత్తలు, కమిటీ సభ్యులు హాజరవుతున్నారన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాల సాధనలో భాగంగా జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధిలో భాగంగా గ్రంథాలయాల అభివృద్ధి-ప్రజల భాగస్వామ్యం అనే పేరుతో ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. అందరు హాజరై సహకరించాలన్నారు.

## ఈకేవైసీ తప్పనిసరి : ఏఓ అక్బర్‌బాష

**వెల్దుర్తి,అక్టోబర్13,ప్రభాతవార్త :** వైఎస్సార్ ఉచిత పంటల భీమా పొందాలంటే ఈకేవైసీ తప్పనిసరి అని మండల వ్యవసాయాదికారి అక్బర్‌బాష తెలిపారు.మండలంలోని ఎస్.బోయినపల్లి,నర్సాపురం గ్రామాల్లోని ఆర్‌బికెలలో జరుగుతున్న ఈకేవైసీని గురువారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలో 14861 మంది రైతులకు గాను 88 శాతం అనగా 13078 రైతులు ఇప్పటివరకు ఈకేవైసి పూర్తి చేయించుకున్నారన్నారు.ఇంకా మిగిలిఉన్న రైతులు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తిచేసుకోవా లన్నారు.ఉచితపంటలభీమా,పంటనష్ట పరిహారం,ఇతర వ్యవసాయ పథకాలు వర్తించవ న్నారు.ఒకవేళ రైతులు దూరప్రాంతాల్లో ఉన్నట్లయితే ఈకేవైసి చేస్తున్న రైతు సిబ్బందిని సంప్రదించి ఓటిపి ద్వార చేసుకోవచ్చన్నారు.ఈనెల 15వతేది సాయంత్రం లోగా తప్పనిసరిగా చేసుకోవాలని ఏఓ రైతులను కోరారు.

## 18న విజయవాడలో మెగా జాబ్ డ్రైవ్

**నందికొట్కూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీన జవహర్ నాలెడ్జ్ కేంద్ర మానిటరింగ్ సెల్ మరియు కమీషనరేట్ ఆఫ్ కాలేజిమేట్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో లాజిస్టిక్ స్కిల్స్ కౌన్సిల్ వారి సహకారంతో విజయవాడలోని ఎస్.ఎస్.ఆర్.మరియు సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించబడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.సునీత ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు 2020-21 మరియు 2021-22 విద్యా సంవత్సరంలో ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు అని ఆమె తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క విద్యా అర్హతలకు సంభంధించిన దృవ పత్రాల నకళ్ళు మరియు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బయోడేటాతో అక్టోబర్ 18న విజయవాడలోని ఎస్ఎస్ఆర్ మరియు సి.వి.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 9గంటలకు హాజరు కావాలని ఆమె తెలిపారు. ఇంకా వివరాలకు 8019449251 ఫోన్‌కు సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

**ఆదోని రూరల్,అక్టోబరు 13,ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు వింధ్య శ్రీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ జ్యోతి నాగేంద్ర తెలిపారు. గురువారం అథ్లెటిక్స్‌కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జ్యోతి నాగేంద్ర,ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న కర్నూలు డీఎస్‌పి ఔట్‌డోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు జిల్లా స్థాయి క్రీడాకారులకు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్-14కు నిర్వహించిన పోటీల్లో వింధ్య శ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులు హెచ్.శ్రీధర్ షాట్ ఫుట్‌లో ప్రథమ స్థానం,లాంగ్ జంప్‌లో కె.కృష్ణ వంశీ రెడ్డి 2వ స్థానం దక్కించుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ నిత్యానంద,ఉపాధ్యాయులు శ్వేతమాయ,లలిత శివజ్యోతి,ప్రతాప్,బషీర్ భాను,నరసింహులు పాల్గొన్నారు.

## కాసీం స్వామి దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ

**తుగ్గలి,అక్టోబరు 13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్లు గ్రామంలో వెలసిన శ్రీశ్రీ కాసిం స్వామి దర్గాను పత్తికొండ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ దర్శించుకున్నారు. గురువారం పత్తికొండ శ్రీరామ్ హాస్పిటల్ ఎండి పత్తికొండ ఎంపీటీసీ మణికంఠ వారి సతీమణి డాక్టర్ కల్పన కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ స్థానిక వైసీపి నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు అట్ల గోపాల్ రెడ్డి,బసిరెడ్డిలతో కలిసి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ప్రత్యేక ఆశీర్వాచనాలు చేసి తీర్థ ప్రసాదం అందజేశారు. సీఎం జగన్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కాసిం స్వామిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో రామకొండ సుధాకర్ రెడ్డి,తుగ్గలి మోహన్ రెడ్డి,విష్ణు లయోలా స్కూల్ కొరస్పాంటెడ్ విష్ణువర్ధన్ రెడ్డి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## లోన్‌యాప్, సైబర్‌నేరాలపై అవగాహన

**వెలుగోడు,అక్టోబరు13,ప్రభాతవార్త :** వెలుగోడు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు వెలుగోడు ఎస్సై జగన్‌మోహన్ లోన్ యాప్, సైబర్ నేరాలు,అన్‌లైన్ బెట్టింగ్, డ్రగ్స్ వాహనాల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు తమ సెల్‌ఫోన్‌లో అన్‌లైన్ వస్తున్న లోన్‌యాస్, సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. కావున యువత తమ అవసరమైన అప్లికేషన్ మాత్రమే క్లిక్ చేయండి ఇతర వాటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు నిర్దిష్టవేగంలో వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యాన్ని చేరాలన్నారు.ద్విచక్రవాహనాలు నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. విద్యార్థిలకు దిశా యాప్ ఇప్పటికే అందరి చరవాణిలో ఇన్స్టాలేషన్ చేయడం జరిగిందన్నారు.దిశా యాప్ ఏవిధంగా పనిచేస్తోంది వారికి వివరించి మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్న వెంటనే తమకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మల్లేశ్వరరెడ్డి, పోలీస్ సిబ్బంది షాషావలి, రాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు

**ఆలూరు,అక్టోబరు 13,ప్రభాతవార్త :** అంగన్‌వాడీలను నిర్వీర్యం చేసేందుకే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని ఏపి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు నిర్మలమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని జూ.కళాశాల ఆడిటోరియంలో అంగన్‌వాడి ఆలూరు ప్రాజెక్టు 5వ మహాసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలకు కేంద్రం బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం వేతనాలు పెంచకపోవడం రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకపోవడమే కాకుండ రిటైర్ మెంట్ బెనిఫిట్స్ పెండింగ్‌లు తదితర సమస్యలు పరిష్కరించాలని ఆందోళనలు చేపడితే అరెస్టులు,కేసులు పెట్టడం ప్రభుత్వం అహంకారపూరితమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున మన సమస్యల పరిష్కారం కొరకు అందరు సమిష్టిగా కలిసికట్టుగా పోరాడాలని ఆమె కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కెపి నారాయణస్వామి,అంగన్‌వాడి జిల్లా అధ్యక్షులు వెంకటమ్మ,ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శి అన్నమ్మ, జయశ్రీ,నాయకులు బాలరంగమ్మ,సుజాత,లక్ష్మి,జ్ఞానేశ్వరి, అంగన్‌వాడి వర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**ఆస్పరి,అక్టోబరు 13,ప్రభాతవార్త :** మండలంలో పనిచేస్తున్న ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆశావర్కర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంజాన్‌బీ,సిఐటియు మండల కార్యదర్శి రామాంజినేయులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సుందరయ్య భవన్‌లో ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్లతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఆశాలు గ్రామాల్లో గర్భిణులకు ఎంతోమేలు చేస్తున్నారన్నారు. అనంతరం మండల నూతన కమిటీ ఎన్నిక అధ్యక్ష, కార్యదర్శులుగా దస్తగిరమ్మ,లక్ష్మి, ట్రెజరరీగా నాగలక్ష్మి,స్నేహ, కార్యదర్శిగా రాధ,ఉపాధ్యక్షులుగా రాజేశ్వరి,రత్నమ్మ,జయమ్మ,ఈరమ్మ,జయలక్ష్మి,పూర్ణతో పాటు మరికొంతమందిని ఎన్నుకున్నారు.

## ఎస్‌టి రిజర్వేషన్‌కై పోరాడుతాం

**- వైసిపి యువ నాయకుడు జూటూరు మారయ్య**

**చిప్పగిరి,అక్టోబరు 13,ప్రభాతవార్త :** వాల్మీకుల ఎస్‌టి రిజర్వేషన్ సాధించేందుకు మనమందరం ఐకమత్యంతో పోరాడుతామని వైసిపి యువనాయకులు జూటూరు మారయ్య,వాల్మీకి సోదరులకు సూచించారు. గురువారం ఆయన విజయవాడ నుంచి ప్రభాతవార్తతో మాట్లాడుతూ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గానికి చెందిన వాల్మీకి పోరాట యోధుడు ఈశ్వరయ్య విజయవాడ నడిబొడ్డున గత పన్నెండు రోజుల నుంచి నిరసన దీక్ష చేపడుతున్న సందర్భంగా గురువారం రోజున ఆయనకు సంఘీభావంగా తనతో పాటు గుంతకలు చంద్ర,జూటూరు లింగన్న,లాలూ స్వామిలు నిరసన దీక్షలో పాల్గొన్నారన్నారు. వాల్మీకి రిజర్వేషన్ సాధించేందుకు ప్రతి వాల్మీకి సోదరుడు కూడ మొక్కవోని దీక్షతో అంకితభావంతో ముందుకెళ్లాలన్నారు.

## సిసిరోడ్లు ఏర్పాటు

**- రూ.10లక్షల నిధులతో మంజూరు**

**హాలహర్వి,అక్టోబరు 13,ప్రభాతవార్త :** మండలంలోని మేదేహాల్ గ్రామ పంచాయతీ నందు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గ్రామ సచివాలయం నిధులు దాదాపు రూ.10లక్షలతో కూడిన నూతన సిసి రోడ్లు ఏర్పాటు చేయడానికి సర్పంచ్ ప్రహ్లాద్‌గౌడ్,వైసిపి కార్యకర్త సురేంద్రనాథ్‌లు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ మల్లికార్జున గౌడ్ ఇంటి నుండి సాయిబాబా టెంపుల్ వరకు మరియు అంగర్ గ్రౌండ్ నుండి స్మశానం వరకు నూతన సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. సిఎం జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ప్రభుత్వం చేయని విధంగా ఒక సచివాలయానికి రూ.20లక్షలు చొప్పున గ్రామాల అభివృద్ధికి అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నల్లన్న,గాదిలింగప్ప, లింగన్న,నెట్టేకల్, నాగరాజు, పంపన్నగౌడ్,వసంత,చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దద్దణాల ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, అక్టోబర్13,ప్రభాతవార్త:** మండలంలోని దద్దణాల ప్రాజెక్టును ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం పరిశీలించారు.బుధవారం రాత్రి బనగానపల్లె పరిసరాల్లో భారీ వర్షం కురవడంతో ప్రాజెక్టులోకి భారీగా నీరు చేరింది.దీంతో ప్రాజెక్టులో నీటి నిల్వను పరిశీలించి, ప్రాజెక్టు సామర్థ్యాన్ని,పటిష్టతను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే మండలంలోని ఉధృతంగా ప్రవహిస్తున్న మద్దిలేటి వంక,పసుపల వంకను ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయినప్పటి నుండి ప్రాజెక్టులన్నీ నీటితో కళకళలాడుతున్నాయని దీంతో రైతులు వేసిన పంటలు బాగా పండుతాయని హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.అలాగే అవుకు మండలంలోని మంగంపేట చెరువుకు గండిపడడంతో ఎమ్మెల్యే దానిని పరిశీలించేందుకు వెళ్లారు.ఈ కార్య క్రమంలో అవుకు మండల ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి,వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ డీఈ డి.భాస్కర్,సీఐ సుబ్బరాయుడు,ఎస్ఐ పి.రామిరెడ్డి,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**- సిడిపిఓ లలిత**

**ఆలూరు,అక్టోబరు 13,ప్రభాతవార్త :** అంగన్‌వాడి కార్యకర్తలు,ఆయాలు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని సిడిపిఓ లలిత హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో 234మంది అంగన్‌వాడి కార్యకర్తలకు సెల్‌ఫోన్‌లను సూపర్‌వైజర్లు శీభారాణి,పద్మావతితో కలిసి అంగన్‌వాడి కార్యకర్తలకు అందచేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ లలిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే గర్భవతులు,బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. అలాగే రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్‌చౌదరి, సునీత,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న వాగులు..వంకలు..

- రాకపోకలకు తీవ్ర అంతరాయం
- భారీ వర్షానికి 10ఇళ్లు పాక్షికంగా ధ్వంసం



**ఆస్పరి,అక్టోబరు 13,ప్రభాతవార్త :** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. బుధవారం రాత్రి నుండి గురు వారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి ములుగుందం చెరువు కట్ట తెగిపోవడంతో వర్షపునీరు గ్రామంలోని దర్గా కాలనీ,ఎస్‌సి కాలనీలు పూర్తిగా జలమయం కావడంతో ఇళ్లలోకి నీరు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలుకూరుబండ వంకకు భారీస్థాయిలో వర్షపునీరు రావడంతో ములుగుందం గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. ములుగుందం,బిల్లేకల్లు, తురువగల్లు,హాలిగేర,ఆస్పరి తదితర గ్రామాలలో 10మట్టి మిద్దెలు పాక్షికంగా దెబ్బతిన్నాయని,కొన్ని ఇళ్లలో వర్షపునీరు చేరడంతో బట్టలు,తిండి గింజలు నానిపోయాయని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. వెంగలాయదొడ్డి చెరువు పొంగిపొర్లడంతో పత్తికొండ,ఎమ్మిగనూరు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గార్లపెంట గ్రామానికి చెందిన రైతు హనుమేష్ మూడు ఎకరాల బ్యాడిగ మిరప పంటనీట మునిగిపోవడంతో రూ.2.40లక్షల నష్టం వాటిల్లినట్లు డిప్యూటీ తహశీల్దార్ రమణబాబుకు రాతపూర్వకంగా అందచేశారు. చెరువులు, వాగులు,వంకలు,కుంటలు వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో నిండుకుండలను తలపిస్తున్నాయి.

## ఎల్‌ఎల్‌సి రైతులు ఖరీఫ్ కింద సాగుచేసిన పంటలు దెబ్బతినకుండ చర్యలు చేపట్టండి

**- రైతుసంఘం నాయకులు డిమాండ్**

**హొళగుంద,అక్టోబరు 13,ప్రభాతవార్త :** ఎల్‌ఎల్‌సి రైతులు ఖరీఫ్ కింద సాగుచేసిన పంటలు దెబ్బతినకుండ చర్యలు చేపట్టాలని రైతుసంఘం మండల గౌరవ అధ్యక్షులు గాలి వీరభద్రగౌడ్, అధ్యక్షులు సింధువలం క్రిష్ణయ్య,నాయకులు కాకి సీతయ్య,చిన్న మల్లయ్య, సిద్దలింగలు అన్నారు. గురువారం ఆర్‌బికె కేంద్రం వద్ద వారు విలేకర్లతో మాట్లాడుతూ కర్ణాటకలోని ఎల్‌ఎల్‌సి 101కి.మీ వద్ద 121కి.మీ వద్ద ఉన్న కాలువ వంతెన పిల్లర్ కొట్టుకుపోవడం జరిగిందని బోర్డు అధికారులు నీటి సరఫరా నిలిపివేసి కాలువ కింద ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు దెబ్బతినకుండ,రైతన్నలు నష్టపోకుండ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎల్‌ఎల్‌సి కింద కర్ణాటక,ఆంధ్రాలో వేలాది ఎకరాల్లో రైతులు భారీ పెట్టుబడులు పెట్టి వరి,ఇతరిత్ర పంటలు సాగు చేస్తున్నారని అనుకోకుండ వచ్చిన అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. టిబి బోర్డు అధికారులు వెంటనే వంతెన మరమత్తులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్దరించి పంటలకు సాగునీరు అందేలా చూడాలని రైతుసంఘం నాయకులు,రైతులు కోరారు. ముందుజాగ్రత్తలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఖరీఫ్ సీజన్ నుంచి గట్టెకించి రబీలో కూడ అందించేందుకు ప్రయత్నించాలని కోరారు. ప్రభుత్వం,అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతన్నలు చెనిగిసాబ్,శంకర్, అబ్దుల్ సుభాన్, మల్లయ్య, సిద్దప్ప,సిద్దలింగ తదితరులున్నారు.

## దేవనకొండలో భారీ నష్టం

- పొంగిపొర్లిన వాగులు,వంకలు
- వేల ఎకరాల్లో నీట మునిగిన పంటలు



**దేవనకొండ,అక్టోబరు 13,ప్రభాతవార్త :** మండలంలో గురువారం తెల్లవారుజామున వానదేవుడు కరుణించడంతో మండలంలో భారీ వర్షం కురిసింది.మండలంలో భారీవర్షం కురవడంతో వంకలు,వాగులు పొంగి పొర్లడంతో జలసంద్రములుగా మారాయి. అధిక వర్షం కురవడంతో హంద్రీ పరివాహక ప్రాంతాలైన తెర్నేకల్,కుంకనూరు,పొట్లపాడు గ్రామాల సమీపాన ఉన్న రైతులు సాగు చేసిన పత్తి,మిరప,ఉల్లి తదితర పంటలు పూర్తిగా నీటమునిగాయి. దీంతో రైతులకు అపార నష్టం వాటిల్లింది. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో భారీ వర్షం కురవడంతో పత్తి,వేరు శనగ, మిరప,ఉల్లి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా హంద్రీ పరివాహక ప్రాంతమైన పొట్లపాడు గ్రామంలోకి హంద్రీ నుండి వరద నీరు ఇళ్లలోకి రావడంతో గ్రామస్తులు అవస్థలు పడ్డారు. భారీ వర్షం కురవడంతో దేవనకొండ,వరిముక్కల రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో కొద్దిగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దేవనకొండ చిన్న చెరువుకు భారీగా వరదనీరు రావడంతో కొద్దిగా రాకపోకలకు అంతరాయం కలిగింది.మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు మండలంలో భారీ వర్షం ధాటికి నీట మునిగిన పంటల వివరాలను పరిశీలించి నష్టపు వివరాలను ఉన్నతాధికారులకు పంపుతామని తెలియజేశారు.

## ఎట్టకేలకు రహదారులకు తాత్కాలిక మరమ్మతులు



రహదారిపై గ్రావెల్ వేస్తున్న దృశ్యం

**మిడుతూరు, అక్టోబర్13, ప్రభాతవార్త** ;మండలకేంద్రమైన మిడుతూరు గ్రామ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో గుంతలమయమైన రహదారులకు తాత్కాలికంగా బిచ్చు ఏర్పాటు చేసి మరమ్మతులు చేపట్టారు. గ్రామ పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని కూడళ్లల్లో రహదారులపై గుంతలు ఏర్పడి పాదచారులు నడవడానికి కూడా ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుతం వర్షాలు పడడంతో ఆ రహదారులపై వాహనాలు తిరగడంతో గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. దీంతో ఎంపీడీఓ జీఎన్ఎస్ రెడ్డి, ఈఓపీఆర్డీ పుల్లయ్య, సర్పంచ్ జయలక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి సుధీర్‌లు వెంటనే స్పందించి మరమ్మతులకై చర్యలు చేపట్టారు. వాహనాలతో గ్రావెల్ తరలించి రహదారుల మరమ్మతులు పూర్తి అయ్యేలా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించారు.

## యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డిని పరామర్శించిన ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి



తోట బుచ్చిరెడ్డిని పరామర్శిస్తున్న అవుకు మండల ఎంపిపి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్13, ప్రభాతవార్త:** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డిని అవుకు మండల ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఇటీవలే తోట బుచ్చిరెడ్డి సతీమణి తోట కృష్ణకుమారి ఆకస్మికంగా మృతి చెందారు. ఈ మేరకు అవుకు మండల ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి తోట బుచ్చిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఇటువంటి పరిస్థితుల్లోనే మనోధైర్యంతో ఉండాలని ఆయనకు చెప్పారు.

## భారత్ జోడోయాత్రను జయప్రదం చేయండి

### - రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి

**ఆలూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి, నంద్యాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మినరసింహయాదవ్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆలూరు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్రకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. బిజెపి దుష్ట పాలన నుండి దేశానికి విముక్తి కలిగించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సెప్టెంబరు 7న కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 12రాష్ట్రాల మీదుగా 150రోజుల పాటు 3571కి.మీలు జోడోయాత్రను ప్రారంభించిందన్నారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో ఆంధ్రా-కర్ణాటక సరిహద్దు వద్ద క్షేత్రగుడి వద్ద ఈ నెల 18న ప్రారంభమై 4రోజుల పాటు ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు మీదుగా పాదయాత్ర కొనసాగి కర్ణాటక రాష్ట్రం చేరుకుంటుందన్నారు. ఈ పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు జెట్టి గురునాథ్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక విజయ్‌కుమార్, విజయవాడ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహరావు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షురాలు తంతియాకుమారి, కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీరాములు, పల్నాడు జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ తదితరులున్నారు.



కరపత్రాలు అందిస్తూ మాట్లాడుతున్న తులసిరెడ్డి

## గార్గేయపురం చెరువులో చేప పిల్లలను వదిలిన మాజీ సర్పంచ్ ఏసేపు

**కర్నూలురూరల్, అక్టోబర్13, ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని గార్గేయపురం గ్రామ సమీపాన ఉన్న గార్గేయపురం చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో గార్గేయపురం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న జాలర్లు ఒక సొసైటీగా ఏర్పడి చెరువులో చేప పిల్లల పెంపకానికి ప్రతి జాలరుకి రూ.25వేల లోన్ మంజూరు చేయడం జరిగిందని గ్రామీణ బ్యాంకు మేనేజర్ బి.సాహిత్య, ఫీల్డ్ ఆఫీసర్ కె.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా జాలర్లు మాట్లాడుతూ సొసైటీలో సభ్యత్వం ఉన్న మమ్మల్ని ప్రభుత్వం గుర్తించి చేప పిల్లల పెంపకానికి ఆర్థిక సహాయం అందించడం సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు. అలాగే జాలరు సుబ్బన్న మాట్లాడుతూ అనంతపురం జిల్లా పాములాయి నుండి 2.13లక్షల చేప పిల్లలను చెరువులో వదిలామని ఆయన తెలిపారు. చేప పిల్లలు 14నెలల నుండి 16నెలల అనంతరం ఇవి 4కిలోల నుండి 5కిలోల లోపు బరువు పెరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్రులసంఘం అధ్యక్షులు వెంకటశివుడు, లక్ష్మన్న, జంబన్న, పరుశురాముడు, పరమేష్ పాల్గొన్నారు



చేప పిల్లలను వదిలిపెడుతున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్, గార్గేయపురం మాజీ సర్పంచ్, జాలర్లు

## ఎన్టీఆర్ పట్ల ముసలి కన్నీరు కారుస్తున్న టీడీపీ నాయకులు

### - 27 యేళ్ల క్రితం ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబునాయుడు

**ఆదోనిలీగల్, అక్టోబర్13, ప్రభాతవార్త ;** సీనియర్ ఎన్.టి.రామారావు పట్ల టీడీపీ నాయకులు ముసలి కన్నీరు కారుస్తున్నారని, సరిగ్గా 27 యేళ్ల క్రితం ఎన్టీఆర్‌కు చంద్రబాబునాయుడు వెన్నంటి ఉంటూ వెన్నుపోటు పొడిచాడని వైఎస్సార్సీపీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెన్నంటి ఉన్న నాయకులు నేడు ఎన్టీఆర్ అభిమానుగా మారి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరు మార్చడాన్ని నిరసిస్తూ ఆందోళన ఆట పట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబునాయుడకు ఆనాడు మీరంతా మద్దతు తెలపకపోయి ఉటే ఎన్టీఆర్ మరణించేవారు కారని చెప్పారు. వైశ్రాయి హోటల్ ముందు ఎన్టీఆర్ ఆనాడు ఎమ్మెల్యేలను ఉద్దేశించి ప్రసంగించే సమయంలో చెప్పులు విసిరిన సంఘటనను రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదన్నారు. ఎన్టీఆర్ మరణానికి మీరంతా బాధ్యులన్నవిషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని చెప్పారు. అవసరం ఉన్నప్పుడు ఎన్టీఆర్ నామస్మరణ చేయడం టీడీపీ నాయకులకు అలవాటై పోయిందన్నారు. అల్లుడని చేరదీస్తే చెప్పులు వేయించిన చంద్రబాబునాయుడకు మద్దతిచ్చిన మీరంతా నమ్మకద్రోహులనే విషయం మరిచిపోయి నేడు ఎన్టీఆర్ పట్ల మీరు చూపిస్తున్న అభిమానం ఓ బూటకమని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై టీడీపీ నాయకులు ప్రజలను రెచ్చగొట్టేలా నిరసనలకు రావాలని పిలవడం హాస్యాస్పదంగా ఉందని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా టీడీపీ ప్రతిపక్షానికే పరిమితమవుతుందని చెప్పారు.



మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

### నేడే 200 ఉద్యోగాలకు ఉద్యోగమేళా

**నంద్యాల విద్య, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 14న ఉద్యోగ మేళా బహుళజాతి కంపెనీల నుంచి 200 పైచిలుకు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి తెలిపారు. ప్లేస్‌మెంట్ అధికారి డా.వివిఎస్ కుమార్, కెఎస్ కుమార్, ప్రిన్సిపాల్ కెబివి సుబ్బయ్యల అధ్వర్యంలో ఈఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. ఈ ఇంటర్వ్యూలకు 2017 నుంచి 2022 మధ్య ఏదైనా డిగ్రీ, బిటెక్ విద్యార్హత గలవారు అర్హులు. యూఎస్ ట్యాక్షేషన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు జీతం నెలకు రూ.14 వేలతో పాటు బోజన సౌకర్యాలు కూడ ఉంటాయన్నారు. వివేకానంద అడిటోరియం, రామకృష్ణ డిగ్రీ ప్రాంగణంలో మరియు అటానమస్ కళాశాల శ్రీనివాసనగర్ క్యాంపస్ నందు ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. మొదటగా ఎస్ఎ రైటింగ్‌తోను ఆ తరువాత సైకోమెట్రిక్ పరీక్షల నందు, మూడవదిగా హెచ్ఆర్ రౌండ్‌లో ఎంపికలు పూర్తిచేస్తారు. హైదరాబాద్ సైక్రేయన్ గ్రూప్‌కు చెందిన సంస్థ యూఎస్ ట్యాక్షేషన్ ఎగ్జిక్యూటివ్‌గా నియమాకాలకు అర్హతగల అభ్యర్థులు హాజరై ఉద్యోగ అవకాశాలు పొంది వారి జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణారెడ్డి తెలిపారు.

## ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు నమోదు పత్రాలు పంపిణీ



ఓటర్ నమోదు పత్రాలను అందజేసిన ఎంటీఎఫ్ నాయకులు

**ఆదోనిటౌన్, అక్టోబర్13, ప్రభాతవార్త ;** పట్టణంలోని బాలిక ఉర్దూ మీడియం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు నమోదు పత్రాలను ఎంటీఎఫ్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంటీఎఫ్ పట్టణశాఖ అధ్యక్షుడు అనిల్‌కుమార్, నాయకులు బసవరాజ్, ప్రతాపరెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీపీఎస్ ఉద్యోగుల కోసం ఫ్యామిలీ పెన్షన్ 121 ఉత్తర్వులు, గ్రాడ్యువిటీ ఉత్తర్వులు 171 ఇప్పించిన ఘనత ఒంటేరు శ్రీనివాసరెడ్డికి దక్కిందన్నారు. రాబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల్లో ఒంటేరు శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్‌కుమార్, నూరుల్లాక్, వలీ, షమీనా, రిజ్వానా, అయేషా, సభాఖానం పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించండి



ఎంఇఒను ఓటు అభ్యర్థిస్తున్న దృశ్యం

**కర్నూలు న్యూసిటీ, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా కల్లూరు ఎంఇఒ శ్రీనివాసులును టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు పార్లమెంట్ జనరల్ సెక్రటరీ బొగ్గుల ప్రవీణ్ అధ్వర్యంలో కలువడం జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని బలపరిచి గెలిపించమని కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకొరకు ఫామ్ 18(1) అప్లికేషన్లు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రాజశేఖర్, దినేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దృవరెడ్డి దరణిరెడ్డి సహకారంతో బేబికిట్స్ పంపిణి

**నంద్యాల క్రైం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో గురువారం. ధృవరెడ్డి దరణిరెడ్డి సహకారంతో లక్షరూపాయలు విలువగల 200 మంది నవజాత శిశువులకు దోవతెర, బేబికిట్స్ చిన్నారుల తల్లులకు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, సతీమణి నాగిని రవిసింగారెడ్డి అందిచారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ పేదల పట్ల ప్రేమ స్వభావం, సేవా దయగుణం, సేవాదక్పదం కలిగి ఉండాలన్నారు. మహిళల పక్షపాతిగ నిలబడుతున్నట్లు తెలిపారు. చిన్నారుల తల్లులు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్నిసేవాకార్య క్రమాలు నిర్వహిస్తామని నాగిని రవిసింగారెడ్డి తెలిపారు.

## పందుల బెడద నుండి రక్షించండి



ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

**దేవనకొండ, అక్టోబరు 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో అధికంగా పందుల బెడద ఉందని గ్రామస్తులు, రైతులు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ భూపాలుడికి ఫిర్యాదు చేసి అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పందుల బెడద వల్ల రైతులు సాగు చేసుకుంటున్న పంటలు నాశనమవుతున్నాయని ముఖ్యంగా పందులు ఇళ్లలోకి వస్తున్నాయని కావున పందుల బెడద సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి ఎక్కడా విమర్శలు చేసేది కాదు



రోడ్ల పై ఉన్న గుంతలలో నిలిచిన నీటిలో చేపలు పడుతున్న టీడీపీ నాయకులు

**పత్తికొండ, అక్టోబర్13, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో రోడ్లు సరిగా లేక గుంతలు గుంతలుగా ఉండడం వల్ల ప్రమాదాలు అవుతున్నాయని దీనికి నిరసనగా టీడీపీ ఆధ్వర్యంలో కర్నూలు రోడ్డులో పెట్రోల్ బంకు దగ్గర రోడ్డు పైన గుంతలు ఉండి నీరు ఆగిపోవడంతో నీళ్లల్లో చేపలు పడుతున్న టీడీపీ నాయకులు, బీసీసెల్, ఎస్సీ సెల్, ఎస్టీసెల్ నాయకులు. రామానా యుడు, సోమ్లా నాయక్, టిఎన్‌టీయూసీ గుడిసె నరసింహయాదవ్‌లు మాట్లాడుతూ పత్తికొండలో స్థానిక ఎమ్మెల్యే విమర్శలు తప్పా అభివృద్ధి ఎక్కడా అని వారు విమర్శించారు. పత్తికొండ ఎమ్మెల్యేగా శ్రీదేవి గెలుపొంది దాదాపు నాలుగు సంవత్సరాలు అవుతున్న కర్నూలుకు వెళ్లే రహదారిలో ఇంతవరకు రోడ్డు వేయకపోవడమేకాక దానికి మరమ్మతులు కూడ చేపట్టలేకపోయారన్నారు. కొన్ని రోజుల కింద ఇదే రోడ్డు ద్విచక్రవాహనం ప్రమాదం జరిగి ఇద్దరు యువకులు చనిపోవడం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాలు కావస్తున్న రోడ్డువేయలేదని మూడు రాజధానులకు మద్దతు ఇవ్వడం చాలా సిగ్గుచేటన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటర్వ్యూలో పత్తికొండను పిచ్చి పిచ్చిగా అభివృద్ధి చేశామని చెబుతున్నారు తప్పా గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కె.ఇ.కృష్ణమూర్తి హయాంలో వేసిన రోడ్లు తప్ప పత్తికొండలో ఇంతవరకు రోడ్లు వేసిన పాపానపోలేదన్నారు. కర్నూలు-పత్తికొండ రోడ్డును కాదని ఆదోని-గుంతకల్-పత్తికొండ రోడ్డు చాలా అధ్వాన్నంగా తయారైందని పట్టించుకోవడంలేదన్నారు. పత్తికొండ నుండి గుంతకల్‌కు రోడ్డుకు మరమ్మతులు చేయమంటే పార్వతికొండ దగ్గర ఉన్న ఎర్రమట్టితెచ్చి వాటిని పూడ్చడం జరిగిందని ఇది ఏమి చేసిన అభివృద్ధి అని వారన్నారు. పత్తికొండలో మేం చేసిన అభివృద్ధి ఎక్కడ చేయలేదని స్థానిక ఎమ్మెల్యే సోషల్ మీడియా, పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యారన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అని చెప్పుకోవడం తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదని అభివృద్ధి చేసి చూపిస్తే ప్రజలే ఆదరిస్తారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు తప్పా ఏ అభివృద్ధి కూడా చేయలేకపోయారన్నారు. ఎర్రమట్టి, భూకబ్జాలు, ఇసుక, అక్రమ మద్యం విచ్చలవిడిగా అభివృద్ధి చేస్తున్నరన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప, సుధాకర్, సింగం శ్రీను, మీరా హుస్సేన్, సురేంద్ర, హరి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఫోన్ కాల్స్, వాట్సప్ మెసేజ్‌ల పట్ల జాగ్రత్త

**తుగ్గలి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే నకిలీ ఫోన్ వాట్సప్ మెసేజ్ లు వచ్చినప్పుడు వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సచివాలయం మహిళా పోలీస్ శాంతి కుమారి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో ఆయా కాలనీలలో నకిలీ ఫోన్ కాల్స్, వాట్సప్ మెసేజ్ లింకుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్‌లను పలువురి వద్దనుండి సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి నకిలీ ఫోన్ కాల్స్, వాట్సప్ మెసేజ్ లింకులు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. నకిలీ ఫోన్ కాల్ వారు మేము ఆధార్ సెంటర్ నుంచి మాట్లాడుతున్నాం.. లేక బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నాం..ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ సెంటర్ నుంచి మాట్లాడుతున్నాం.. మీ ఫోన్ నెంబర్ మీ ఆధార్ బ్యాంక్ ఖాతాకి లింక్ అవ్వలేదని మీకు ప్రభుత్వం నుంచి రావలిసిన సౌకర్యాలు పథకాలు పొందాలంటే ఆధార తప్పనిసరిగా లింకు చేయాల్సిందే ఒకవేళ బ్యాంకు ఖాతా లాక్ అయిందని మీ బ్యాంక్ ఖాతా వివరాలు ఫోన్ నెంబర్ చెప్పమని అడుగుతారని తర్వాత మీ మొబైల్‌కి ఓటీపి నెంబర్ వచ్చింది అది చెప్పండి అని అడుగుతారని, మన మొబైల్ ఫోన్‌కి మెసేజ్ ఓటీపి కానీ వాట్సప్ లింకు కానీ చెప్తే మన ఖాతాలోని నగదు మొత్తం ఖాళీ అయిపోతుందన్నారు. ఇలాంటి నకిలీ కాల్స్‌కి స్పందించకుండా ఏదైనా సందేహం వస్తే బ్యాంకు అధికారులను సంప్రదించాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో మీ ఆధార్, పాన్, ఏటిఎం సివి నెంబర్‌తో పాటు పలు వివరాలను చెప్పకుండా జాగ్రత్తగా ఉండాలని ఆమె ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండవ రెగ్యూలర్ డాక్టర్‌గా సభా

**జూపాడుబంగ్లా , అక్టోబర్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండవ రెగ్యూలర్ వైద్యాధికారిగా డాక్టర్ సభా గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ సభా పలుకూరులోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిగా పనిచేస్తూ బదిలీపై జూపాడుబంగ్లాకు వచ్చారు. గత రెండు సంవత్సరాలుగా నంద్యాల ప్రభుత్వాస్పత్రి క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. అదే విధంగా ఓర్వకల్లులో 104 మెడికల్ ఆఫీసర్‌గా కూడా పని చేసి వైద్యసేవలు అందించారు.

## పత్తిపంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**దేవనకొండ, అక్టోబరు 13, ప్రభాతవార్త :** పత్తి పంటలో ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు రైతులకు అవగాహన కల్పించి తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మొదటగా పత్తి పంట పొలాల్లో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో నీటిని బయటికి పంపే విధంగా చూడాలని అధిక వర్షాలు కురుస్తుండడం వల్ల పత్తి పంటలో పూత రాలడం, కాయకుళ్ళు, వేరుకుళ్లు వచ్చే ప్రమాదం ఉందని వీటి నివారణకు 13.0.45 10గ్రాములు, 19.19.19 10గ్రా, బోరాక్స్ 1.5గ్రా, సాఫ్ 3గ్రా వీటిని లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అధిక వర్షాలకు పత్తి, మిరప, వేరుశనగ తదితర పంటలు దెబ్బతినడం వలన దాదాపు 3వేల ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టం అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కలిసికట్టుగా కృషిచేద్దాం : ఎమ్మెల్యే



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అభ్యర్థి

**నంద్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ కడప, కర్నూలు, అనంతపురం ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డితో కలిసి తన స్వగృహంలో విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. వైయస్ఆర్ పార్టీ తరుపున ఎమ్మెల్సీగా రవీంద్రారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకుందని పట్టభద్రుల అభ్యర్థిగా రవీంద్రారెడ్డి పేరును ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రవీంద్రారెడ్డిని ప్రకటించడం జరిగిందన్నారు. నంద్యాల పట్టభద్రులు ఆన్‌లైన్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థిపై పేరును నమోదుచేసుకోవాలని కోరారు. రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెన్నపూస గోపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేయించి గెలిపించారని ఈనేపథ్యంలో ఆయన తనయుడు రవీంద్రారెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా బలపరిచారని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా అధ్వర్యంలో పర్యటిస్తు ప్రచారం చేస్తున్నానన్నారు. ప్రతిఒక్కరు నన్ను అశీర్వదించి గెలిపించి గెలిపించాలని కోరారు. తెదేపా పాలకులు నిరుద్యోగులను మోసం చేశారని బాబువస్తే జాబు వస్తుందా చివరికి తన కుమారుడు నారలోకేష్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన పిమ్మట 1.20 లక్షల ఉద్యోగాలను కల్పించారన్నారు. నిరుద్యోగ సమస్యలను పారదోలేందుకు ప్రతియేటా జాబ్‌కాలెండర్‌ను విడుదల చేస్తున్నారన్నారు. వైయస్ఆర్ పార్టీని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ అన్నివర్గాల వారు ప్రజలు అదరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, దేశం సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు గదులకు భూమిపూజ

**నందవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలోని ఏపీ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 2019 నవంబర్ 14న నాడు నేడు పథకాన్ని ప్రారంభించింది. ఈపథకం కింద పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని చెప్పుకోవచ్చు. స్కూల్స్‌కు కొత్తరూపాన్ని సంతరించుకున్నాయి. పాఠశాలల్లో డ్రాప్‌అవుట్స్ రేటును తగ్గించాలని ప్రభుత్వం ఈపథకాన్ని తీసుకువచ్చింది. మండల కేంద్రమైన నందవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, కస్తూరిబా పాఠశాలలకు రెండవ విడత నాడు నేడు పథకకం కింద అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే తనయుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి గురువారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనబడి నాడు నేడు కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 17 అదనపు గదులకు రూ.2 కోట్ల రూపాయలు కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల 8 అదనపుగదులకు రూ.94 లక్షలతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ శివారెడ్డి, మాజీ మండల ఎంపిపి కనకవీడు లక్ష్మీకాంతరెడ్డి, ముగతి సర్పంచ్ వీరుపాక్షిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెజిబివి శైలజ, వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్, యల్లాగౌడ్, దత్తపగౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## భూ హక్కు పత్రాల త్వరగా ఇవ్వాలి

**కర్నూలు, అక్టోబర్, 13, ప్రభాతవార్త :** వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకంలో భాగంగా రైతుల పొలాలకు సంబంధించిన భూ హక్కు పత్రాల వెరిఫికేషన్, ప్రింటింగ్ పూర్తి చేయాలని అదనపు సిసిఎల్ఎ ఇంతియాజ్ అన్ని జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుండి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష పథకం, మ్యుటేషన్ దరఖాస్తులు, కోర్టు కేసులపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు సిసిఎల్ఎ ఇంతియాజ్ మాట్లాడుతూ భూ హక్కు పత్రాల వెరిఫికేషన్ ఈ నెల 15 వ తేదీ నాటికి పూర్తి కావాలని, అదే విధంగా భూ హక్కు పత్రాల ప్రింటింగ్ ఈ నెల 22 లోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకొని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లకు సూచించారు. సరిహద్దు రాళ్లను నాటే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయలన్నారు. మ్యూటేషన్స్ కోసం వచ్చిన దరఖాస్తులను బియాండ్ ఎస్ఎల్ఎ కి వెళ్లకుండా చూడాలని వెళితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. మ్యుటేషన్ తిరస్కరించిన కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి కోర్టు కేసులను కూడా సీరియస్ గా తీసుకొని పెండింగ్ ఉన్న వాటికి కౌంటర్స్ వేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ నాగేశ్వర రావు, ప్రొబేషనరీ డెప్యూటీ కలెక్టర్ లు ఎన్.మనోజ్ రెడ్డి, జి.వి.రమణ కాంత్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే సహాయ సంచాలకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ బంగారముతో బురడీ కొట్టిన నిందులు

### రూ 2,12000 నష్టపోయిన జూలరీ యజమాని



మాట్లాడుతున్న సిఐ, యస్ఐలు



పట్టుబడ్డ నిందితులు, వారు తాకట్టుపెట్టిన గాజులు

**కోవెలకుంట్ల, అక్టోబరు 13, ప్రభాతార్త :** కోవెలకుంట్ల పట్టణంలో నకిలీ గాజులను బంగారు గాజులుగా చూపించి ఏకంగ ఖరూ 212000లక్షలు సొమ్ము చేసుకుని బరడీ కొట్టిన నిందులను ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. స్థానిక సిఐ నారాయణరెడ్డి తెలిపిన విరాలమేరకు కోవెలకుంట్ల పట్టణలో దేవీజూలరీ షాపు నడుపుతున్న వ్యక్తి పెండేకంటి నాగరాజు అనే వ్యక్తి వద్దకు కొంత మంది వ్యక్తులు వచ్చి నాల్గు బంగారు గాజులు తాకట్టు పెట్టుకు 250000 ఇవ్వాలని కోరడము జరిగింది. అయితే తెలిపిన వ్యక్తులు ఎవరైన వస్తే ఇస్తానని చెప్పాగా దీనితో దొర్నిపాడు మండలంలో క్రిష్టిపాడుగ్రామాని చెందిన దుండు రవి అనే వ్యక్తితో గాజులను తాకట్టు పెట్టిచారు. వాటి విలువ రూ 212000 వరకు కావడముతో ఈ నదును ఇవ్వడము జరిగిందని చెప్పారు. వాటిని చెక్ చేసుకోగా అవి నకిలీగా తేలడము బావురు మంటు నాగరాజు పోలీసులను అశ్రయించాడు, దీనితో ఈనెల 3వ తేదిన కోవెలకుంట్లయస్ఐ షేక్ మౌలానీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని చెప్పారు. అందులో బాగంగా నిందులను బుదవారము పట్టుకోవడము జరిగిందని చెప్పారు. ఇందులో క్రిష్టపాడు గ్రామనికి చెందిన రవి, ఉయ్యాలవాడ మండలంలోని గోవిందనల్లెకు చెందిన గోరేసాబ్‌గారి మాబుసా, అనంతపురము తాడిపత్రికి చెందిన షేక్ నబిసాహెబ్, అలాగే కొలిమిండ్ల మండలం కొండమనాయునిపల్లెకు చెందిన వెంకటనాయక్, కడప జిల్లా లావనూరు గ్రామాని చెందిన రామాంజనేయరెడ్డి, అదే గ్రామానికి చెందిన కర్ణమారుతి ప్రసన్నకుమారెడ్డిలను అరెస్టు చేశామని చెప్పారు. ఈ కేసులో ప్రదాననిందుడు రామాంజనయరెడ్డి సూదము అడుతూ బళ్లారి తదితర ప్రాంతాల్లో తక్కువ బంగారము ఉన్న వాటిని కొనుగోలు చేసి వాటిని తాకట్టు పెట్టి సొమ్ముచేసుకనే వాడని చెప్పారు. అందులో బాగంగా ఇక్కడ క్రిష్టిపాడు రవి ద్వారా వీటిని తాకట్టు పెట్టి సొమ్ము చేసుకున్నారని చెప్పారు. ఈ కేసులు చేదింపులో మా సిబ్బంది ప్రదాన పాత్ర పోషించారని చెప్పారు.


### శ్రీ మహానందీశ్వర స్వామి వారి దేవస్థానము మహానంది - నంద్యాల జిల్లా

**టెండరు ప్రకటన**

ఆర్.సి.నెం: బి1/48/2022 తేది : 13-10-2022

శ్రీ మహానందీశ్వరస్వామి వారి దేవస్థానము, మహానంది నందు క్రింద తెలిపిన ఐటము 1 & 2లకు తేది:24.10.2022న ఈ-టెండర్లు & సీల్డు టెండర్లు మరియు ఐటము నెం.3నకు బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి, అర్హత గలవారు పైతేదిలలో టెండర్‌లలో పాల్గొనవచ్చును.

| క్ర. సం. | ఐటము వివరము | ధరావత్తు | కాలపరిమితి |
|---|---|---|---|
| 1 | దేవస్థానమునకు అవసరమైన బట్టర్ పేపర్ కవర్లు & క్యారీ బ్యాగులు సరఫరా చేయుట | రూ.25,000/- | 01.11.2022 31.03.2024 |
| 2 | రాజగోపురం ముందు భాగమున దేవస్థానము నిర్ణయించిన స్థలములో సాంప్రదాయ దుస్తులు విక్రయించుకొను లైసెన్సు హక్కు | రూ.1,00,000/- | 01.11.2022 31.03.2023 |
| 3 | దేవస్థాన కార్యాలయం మరియు సబ్‌స్టేషన్ మధ్య గల 18×18 అడుగుల ఖాళీ స్థలంలో తాత్కాలిక షాపుల నిర్వహణ | రూ.15,000/- | 01.11.2022 31.10.2025 |
| 4 | దేవస్థానము గోశాల యందు గల ఎరువును బహిరంగ వేలం ద్వారా విక్రయించుట | రూ.2,000/- | --- |

- ఈ-ప్రొక్యూర్‌మెంట్ (ఆన్‌లైన్) టెండర్ల నందు పాల్గొనదలచిన వారు తేది: 23.10.2022న సాయంత్రం గం.5:00లలోపు డాక్యుమెంట్లను www.tender.apeprocurement.gov.in అప్‌లోడ్ చేసుకొనవలెను.
- సీల్డు టెండరు నందు పాల్గొనదలచిన వారు తేది: 22.10.2022 ఉ॥ గం.10:00 నుండి 23.10.2022 సా॥ గం.6:00లలోపు దరఖాస్తు చేసుకొని షెడ్యూలు ఖరీదు రూ.1,000/-లు చెల్లించి సీల్డు టెండరు పొందవలెను.
- టెండరు దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు / పాన్ కార్డు / ఫోటో గుర్తింపు కార్డు జత చేయవలెయును.
- పూర్తిగా నింపిన సీల్డు టెండర్ షెడ్యూళ్ళను తేది: 24.10.2022న దేవస్థాన కార్యాలయం నందు ఉంచు టెండరు బాక్సు నందు నిర్ణీత సమయములోగా దాఖలు చేయవలెను.
- తేది: 24.10.2022న గం.11:00ల నుండి బహిరంగ వేలములు నిర్వహించబడును.

ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయ ఫోను నెం.08514-234726 ద్వారా సంప్రదించవచ్చును.

సం/- కె.చంద్రశేఖర్ రెడ్డి,
కార్య నిర్వహణాధికారి

